సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 28, జనవరి 2025 పేజీలు - 8

# గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## - కలెక్టర్ హనుమంత రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 42 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 19, హౌసింగ్ 5, వ్యవసాయ శాఖ 4, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 3, మున్సిపాలిటీ 2, మెప్మా,పశు సంవర్ధ శాఖ, సర్వే ల్యాండ్, పంచాయితీ శాఖ, వైద్య శాఖ, జిల్లా వెనకబడిన తరగతులు శాఖ, రవాణా శాఖ, చేనేత, జౌళి శాఖ, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి శోభ రాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో

పాతబడిన అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే పాతబడిన అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను వెంటనే కొత్త భవనాలలోకి మార్చాల్సిందిగా ఆమె ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి ప్రారంభించిన రైతు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లాలోని అందరూ రెవెన్యూ డివిజనల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జిల్లా స్థాయితో పాటు, మండల గ్రామస్థాయిలో ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతంగా చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు పాత అద్దె భవనాలలో నిర్వహిస్తున్నట్లయితే పడిపోయేందుకు అవకాశం ఉందని, దానివల్ల పిల్లలకు ప్రమాదం జరిగే ఆస్కారం ఉన్నందున వెంటనే కొత్త భవనాలలోకి మారాలని ఆమె సూచించారు. అలాగే జిల్లాలోని పాత భవనాలలో నిర్వహించే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం సుమారు (119) మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్‌తో పాటు, అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జంతువులపై క్రూరత్వాన్ని మిగతా 2లో

## పేరుకే ఉపాధి హామీ ఓపెన్ ఫోరం

# అంత దాచుడే... దోచుడే...

- ఉపాధి ఓపెన్ ఫోరం వల్ల ఒరిగేదేమీ లేదు - తూతూ మంత్రంగా చర్యలు

- లోపాయి కారికంగా... అమ్మ్యాలు...?

చండూర్, మేజర్‌న్యూస్ : మండలంలో ఉపాది హామీ తూతూ మంత్రంగా నిర్వహించి అధికారులు చేతులు దులుపుకున్నారు. జనవరి 4వ తేదీ 2023 నుండి డిసెంబర్ 31 2024 వరకు 23 గ్రామపంచాయతీలో రెండు కోట్ల 20 లక్షల 36, 884, ఉపాధి కూలీలకు పని లభించినట్లు అధికారులు వెల్లడించారు. అట్టి పనులలో ఐదుగురు అధికారులకు షోకాస్ నోటీసులు ఇచ్చి 17 వేలకు 857 రికవరీ, 6000 రూపాయలు జరిమానా విధించినట్లు ఓపెన్ ఫోరం ప్రొసీడింగ్ అధికారి నవీన్ కుమార్ తెలిపారు. అనంతరం ఓపన్ ఫోరంలో పలువురు కూలీలు అధికారులను ప్రశ్నించారు. గ్రామాలలో పనులు హుష్ కాకి, ఓపెన్ ఫోరంలో బట్టబయిలైన అవకతవకలు. చండూరు మండలంలోని జరిగిన ఉపాధి హామీ పనులు అంత డొల్లగా మారాయి. జరగని పనులకు జరిగినట్లుగా బిల్లులు రాసి నిధులను పక్కదారి పట్టించారని ఆరోపణలు వెల్లువచ్చాయి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఓపెన్ ఫోరంలో అవినీతి అక్రమాలు అవకతకాలు బట్టబయలు. అనేకంగా పరిశీలిస్తే ఒకే రకమైన అవకతవకలు వెలుగు చూశాయి. తుమ్మలపల్లి డిమాండ్ నోట్ మైంటైన్ లేదు గతంలో చెప్పినప్పటికీ మార్పురాలేదు. పెళ్లికాని అమ్మాయిలకి జాబ్ కార్డ్ ఇచ్చారు. పనికి వెల్లగా పేమెంట్ చేశారు. క్రిమీటోరియా 1000 మొక్కలు కానీ 450 ఉన్నవి. వీటికి బిల్ చేశారు. చనిపోయిన మొక్కలకు బిల్ చేయటమే కాకుండా,మత్యకారుల సొసైటీ ఉంటేనే ఫిష్



పాంఫ్ నిర్వహించాలి కానీ తుమ్మలపల్లిలో పీల్డ్ అసిస్టెంట్ లేనందున గ్రామ సభలో టీ.ఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఏపీవోలు ఆడింది.. ఆట పాడింది పాట.. అనే చందంగా ఉంది. కొంతమంది గ్రామ సభకు హాజరుకాలేదు. గత ఓపెన్ పోరంలో వారి పై అవకతవకలపై వేళ్ళు వెత్తాయి అయినను అతనిపై చర్యలు లేవు ఓ గ్రామంలో మొక్కల్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్లి ఒక డుంపుగా తగలబెటారు. మిగతా 2లో



మొక్కలు కాల్చిన దృశ్యం

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో



ఈనెల 29 నుండి ఫిబ్రవరి 22 వరకు, అలాగే మార్చి 5 నుండి మార్చి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రాక్టికల్, థియరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణపై సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమం అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంవత్సరం నిర్వహించనున్న ఇంటర్మీడియట్ రెగ్యులర్, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల సందర్భంగా ప్రతి ల్యాబ్‌లో తప్పనిసరిగా 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలలో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తుందని, ప్రైవేటు కళాశాలల్లో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో తప్పనిసరిగా యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని ఒక వేళ లేనట్లయితే ఆ కళాశాలలకు ప్రాక్టికల్ ,థియరీ పరీక్షల కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. మిగతా 2లో

# ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందకున్న అశ్వని



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: పట్టణానికి చెందిన సమ్మెట సుబ్బరాజు కుమార్తె అయిన సమ్మెట అశ్వని సూర్యాపేట జిల్లా ఎస్సీ కార్పోరేషన్‌లోఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నది.గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రభుత్వ ఉద్యోగులు వారి చేస్తున్న ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రాల అవార్డులు అందచే యడం జరుగుతుంది.అందులో భాగంగా ఈ నెల 26న జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అశ్వని ఉత్తమప్రశ సాపత్రం అవార్డును సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా అందు కోవడం జరిగింది.గతంలో ఆమె నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో డిప్యూటీ తహసీల్దార్‌గా క్రమశిక్షణతో కూడిన విధులు నిర్వహించిన సందర్భంలో కూడా ఉత్తమ ప్రశంసా అవార్డు అందుకోవడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఏకలవ్య విగ్రహ ప్రతిష్ఠకు ఆహ్వానాల అందచేత



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 5వ తేదీన పట్టణంలోని నార్కెట్‌పల్లి -అద్దంకి జాతీయ రహదారి పై జంక్షన్ వద్ద ఏకలవ్య విగ్రహ ప్రతిష్ఠ కొరకు భూమి పూజలో పాల్గొనాలని కోరుతూ ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్‌నరాయణ్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు ప్రముఖ రాజకీయ వేత్తలకు, సామాజిక వేత్తలకు,సబ్బండ కులాలకు చెందిన పెద్దలకు ఆయన సంఘంలోని వివిధ సభ్యులతో కలసి ఆహ్వాన ప్రతికలను అందచేశారు. కార్యక్రమం లో పోల వెంకన్న, వజ్రగిరి వెంకన్న, కండేల సుందరం,వజ్రగిరి చిన్న వెంకన్న, పోల శ్రీనివాస్, పోల శ్రీకాంత్, కండెల వెంకన్న,పోల చిన్న రాజేష్,కండెల పెద్ద సుంకయ్య, వజ్రగిరి విజయ్, జగన్నాథం,సుంకయ్య,వజ్రగిరి చిన్న శ్రీను పాల్గొన్నారు.

# నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రదర్శించకుండా అవగాహన కల్పించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి తదితరులు పాల్గొన్నారు.

# అంత దాచుడే... దోచుడే...

(మొదటిపేజీ తరువాయి)

గ్రామస్థులు ఫోటోల ద్వార ఆధారాలు చూపించారు. పని దినములకంటే ఎక్కువ బిల్లు చేయటం. ఒకే కుటుంబానికి రెండు జాబ్ కార్డ్స్, పెళ్లి కానివారుకు జాబ్ కార్డ్స్, బోర్డులు లేకుండానే బిల్లులు మొక్కలు లేవు గుంతలు లేవు బిల్లులు మాయం, నామ మాత్రంగా ఓపెన్ ఫోరమ్ ముగింపు. ఈ కార్యక్రమంలో నవీన్. కుమార్ ప్రైసైడింగ్ అధికారి, వేణుగోపాల్ డీవివో, పస్సిఉద్దీన్, క్యూ సి, గౌతమి మేనేజర్ వి.ఐ.జి, రాంరెడ్డి ఎంపీడీఓ, శ్రీనివాస్ ఏ.పీ.వో, టి.వి.వెంకన్న ఎస్ ఆర్పీ, టీఏ, పి.ఎస్.ఎస్, ఎఫ్.ఏలు, డీఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన మహిళకు వాసవివనితా క్లబ్‌ల ఆర్థిక చేయూత



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన నిరుపేద అయిన బండి కోటేశ్వరీ ఇటీవల ప్రమాదానికి గురికాగా ఆసుపత్రి ఖర్చుల కోసం సోమవారం వాసవి,వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు,వనితాక్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, డిస్ట్రిక్ హెల్త్ ఇంచార్జి రాచకొండ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ అమ్మ గౌరవం ఇంచార్జిక ఒదిబండ శ్రీనివాసరావు,క్లబ్ మాజీ అధ్యక్షులు పాల్వాయి కృష్ణమూర్తి,వుటుకూరి నటరాజు,క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ,పోతుగంటి సత్యం,గజ్జల కోటేశ్వరరావు,పొలిశెట్టి వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు,పద్మ పాల్గొన్నారు.

### స్థానిక స్వర్ణకారులను కాకుండా

# మార్వాడి వారిని నమ్మి మోసపోయాం

### లబోదిబోమంటూ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకుంటున్న బాధితులు




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో జై భవాని జువెలర్స్ అండ్ పాన్ బ్రోకర్స్ యజమాని జిత్తు, అనే వాడిని షాప్ పెట్టడానికి సహకరించి వాడిచ్చే కాసులకు కక్కుర్తి పడి నెల నెల వాడి వద్ద నుండి మామూల్లు తీసుకుంటూ మార్వాడి వాళ్లకు అధికారుల అండదండలు అందిస్తూ పూర్తి సహాయ సహకారాలు అందించిన స్థానిక అధికారులను కొందరు రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులను వెంటనే వారిని అదుపులోకి తీసుకోవాలంటూ స్థానిక వ్యాపారస్తులు మరియు మార్వాడి షాప్ లో బంగారు ఆభరణాలు పెట్టి 30 కోట్ల రూపాయలకకు పైగా మోసపోయిన బాధితులకు ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని ఆ యొక్క మార్వాడి వాడిని, వాడికి సహకరించిన స్థానిక అధికారులను పట్టుకువచ్చి మాకు అప్పగించాలంటూ బాధితులు స్థానికులు జై భవాని షాప్ ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారు.. ఆ తర్వాత జిల్లా వ్యాప్తంగా ఇటువంటి షాపుల పైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈనెల 29న ఎథికల్, హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ ,30న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్, ఈనెల 31 మరియు ఫిబ్రవరి 1న ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఫిబ్రవరి3 నుండి 22 వరకు ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రతిరోజు రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు రెండు పూటల ఉదయం 9 నుండి 12 వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు, బందోబస్తు, జిరాక్స్ కేంద్రాల మూసివేత, 144వ సెక్షన్ విధింపు, తదితర విషయాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రునాయక్, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడమే లక్ష్యం

### పులిమామిడి నరసింహారెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : యరగండ్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడమే తన లక్ష్యమని సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి మామిడి నరసింహారెడ్డి అన్నారు. 5 లక్షల రూపాయల సొంత ఖర్చులతో గ్రామంలో నాలుగు బోర్లు, రెండు మోటర్ బిగించారు. ముత్యాలమ్మ గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం అక్కడ బోరు వేయించారు. గ్రామ చివరన ప్లాట్లలో మూడు బోర్లు వేయించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల నడుమ బోర్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామ ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇవి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామ ప్రజల సేవ కోసం ఎల్లవేళలా తాను ముందుంటానని నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏడుదొడ్ల కృష్ణా రెడ్డి, మాజీ సర్పంచ్లు కాకులవరం అశోక్ రెడ్డి, మాడం శాంతమ్మ వెంకటయ్య, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ చార్జీలు పెంచి, కోడి గుడ్లు, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



భువనగిరి, మేజర్‌న్యూస్ : మార్కెట్ ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకంకు మెనూ చార్జీలు పెంచి కోడిగుడ్లు, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మెనూ చార్జీలు పెంచి మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా వంట కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని, కోడుగుడ్డు ధర మార్కెట్లో రూ. 8/- ఉండగా ప్రభుత్వం రూ.5/- మాత్రమే చెల్లించడంతో కార్మికులుపై రూ.3/- అదనపు భారం పడుతుందని కావున ప్రభుత్వమే కోడి గుడ్లను మరియు వంట గ్యాస్‌ను సరఫరా చేయాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు ప్రతి విద్యార్థికి రూ.25కు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మధ్యాహ్న భోజనం కార్మికులకు నెలకు రూ. 10 వేలు వెంటనే ఇచ్చి తమ హామీని నిలబెట్టుకోవాలని, ప్రమాద బీమా సౌకర్య కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వేతనాలను వెంటనే చెల్లించాలని, వంట కార్మికులను తొలగించకుండా జీ.వోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు బుచ్చమ్మ, కృష్ణ, మణెమ్మ, నిర్మల, ఉమా, సంధ్య, మంగ, లత, శ్యామ్, పారిజాత, పద్మ, లక్ష్మి, పుష్ప, సుధాకర్, రాజు, మమత, గంగమ్మ, వెంకటేష్‌తో పాటు 200 మంది వంట కార్మికులు పాల్గొన్నారు.

## ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కార్మికుడు మృతి



### దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : 25వ తేదీ నాడు మధ్యా హ్నాం సమయంలో కురుమేడు గ్రామ శివారులో గల ఇటుక బట్టీల కూలిగా పనిచేస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన తురుఫాన్ చిందా ప్రమాదవ శాత్తు కిందపడి హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చింతపల్లి పోలీసులు తెలిపారు. చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం కుర్మేడ్ గ్రామ శివారులో గల ఇటుక బట్టీలు కూలిగా పనిచేయుచున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన తురుపాన్ చింద, వయసు 35 సంవత్సరాలు, అనునతడు ఇటుకబట్టిలో వరి పొట్టు పోయిచుండగా నిచ్చిన పైనుండి జారీ కింద పడిపోవడంతో తలకు గాయమై స్పృహ కోల్పోగా, అక్కడ పనిచేస్తున్న వద్య శంకర్, ధనిరామ్ రెతు, మాల్ గ్రామంలో ఉన్నటువంటి పద్మావతి హాస్పిటల్‌లో చికిత్స చేయించగా, అక్కడి డాక్టర్లు యొక్క సలహా మేరకు సీరియస్‌గా ఉన్నందువలన అదే రోజు సాయంత్రం గాంధీ ఆసుపత్రి హైదరాబాద్ కు తీసుకుపోయి చికిత్స చేయిస్తుండగా చికిత్స పొందుతూ తేదీ: 26-01-2025 రాత్రి 12-38 గంటలు చనిపోయారు. అతని యొక్క అన్న అయినా జటు చిందా ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి పోలీసులు తెలిపారు.

## రాజీవ్ గాంధీ ట్రస్ట్ చైర్మన్‌ను సన్మానించిన ముత్యాల గణేష్ కుమార్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ గాంధీ స్మారక భవనంలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ రాజీవ్ గాంధీ ట్రస్ట్ చైర్మన్ రావుల మాధవరెడ్డిని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, మండల బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, చింతల రాజు రెడ్డి, నందగిరి భీమయ్య, నల్లు నరేందర్ రెడ్డి, పాలడుగు వెంకటేశం, అంజిరెడ్డి, నల్ల నరసింహ, గోపాల్, మైనార్టీ నాయకులు ఎస్.కె జానీ, మహమ్మద్ ఆరిఫ్, ఎండి ఖయ్యూం, కరీం ఇజాజ్ నాయకులు పాల్గొన్నారు.

## చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు భరించాలి

### - పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల ఫీజు బకాయిల విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రి నియమించి రానున్న బడ్జెట్లో విద్యాశాఖ 20 శాతం నిధులు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగోర్ల మోదీ రాందేవ్, ఎడ్ల మహాలింగం లు సోమవారం చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు ఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయాలని, ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్షిప్ 5,000 నుండి 20 వేలకు పెంచాలని, చదువుకునే ప్రతి విద్యార్థి ప్రభుత్వం పూర్తి ఫీజు భరించాలని, విద్యాశాఖ మంత్రిని నియమించి రానున్న 2025 బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలని, ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలని, యువతులకు స్కూటీలు ఇవ్వాలని, సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు 3500 పెంచాలని, సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని స్కాలర్షిప్ అందక విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నదని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు ఇస్తున్న రియంబర్స్మెంట్ 1700 నుండి 10000 పెంచాలని రాష్ట్రంలో ఖాళీ ఉన్న రెండు లక్షల 50,000 ఉద్యోగాలనుభర్తీ చేయాలని, నిరుద్యో గులకు 3000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రభుత్వం మేనిఫెస్టోలో వచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని విద్యాసంస్థలపై ఐఏఎస్ కమిటీని ఏర్పాటు చేసే విద్యా ర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల మహాలింగం అశోక్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు శ్రీ నిది క్రింద 58కోట్ల 48లక్షలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : స్త్రీ నిది ద్వారా నల్గొండ జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు 58 కోట్ల 40 లక్షల చెక్కును జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి చేతుల మీదుగా నల్లగొండ జిల్లా మహిళ సమైక్యకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా సంఘాలు దినదినాభివృద్ధిగా ముందుకు సాగుతున్నాయని ఆర్థికంగా వారి కుటుంబాలు అభివృద్ధి బాటలో నడవాలని ప్రతి ఒక్క మహిళా సంఘ సభ్యురాలు ఆర్థిక పురోగతి చెందాలని ఆశిస్తున్నారన్నారు. తీసుకున్న అప్పు ప్రతినెల సంఘ సభ్యులు చెల్లించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఇందిర స్త్రీనిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు, శ్రీలేఖ ఆర్.ఎం రామలింగయ్య బ్యాంకు లింకేజీ, బెనర్జీ, అనిత, నాగమణి, సువర్ణ, గీత, రేణుక, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరుగబోయే ధర్నా స్థలాన్ని పరిశీలించిన కంచర్ల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేడు నల్గొండ గడియారం సెంటర్లో జరుగునున్న కేటీఆర్ రైతు మహాధర్నా స్థలాన్ని నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పరిశీలన చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ కావాలని కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్న కేటిఆర్ రైతు మహా ధర్నాను కోర్టు ఆదేశాలతో ఈనెల 28వ నాడు గడియారం సెంటర్లో నిర్వహిస్తున్నామని ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు ధర్నా కార్యక్రమం నిర్వహింపబడుతుందని రైతులందరూ కూడా స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని, కోర్టు ఆదేశాలను అనుసరిస్తూ ప్రశాంతంగా ధర్నా నిర్వహిస్తామని ఇందుకు పోలీసులు అధికారులు కూడా తమ సహకరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. వీరి వెంట నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, సింగం రామ్మోహన్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కొండూరు సత్యనారాయణ జమాల్ ఖాద్రి, రావుల శ్రీనివాసరెడ్డి, మెరుగు గోపి, బొజ్జ వెంకన్న, గంజి రాజేందర్ ప్రకాష్ రుద్రాక్ష వెంకన్న, బుజ్జ యాదయ్య వెంటవున్నారు.

## భువనగిరి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి కె.గంగాధర్



భువనగిరి, మేజన్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిల్ యొక్క కాలపరిమితి ముగిసినందున జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె.గంగాధర్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది అని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కోర్టు ఉత్తర్వుల ప్రకారం

## నష్టపరిహారం చెల్లించుటకు బీపీసిఎల్ కంపెనీ సిద్ధం

### బిపిసిఎల్ అధీకృత అధికారి యం.నారాయణ రావు

మునుగోడు, మేజర్‌న్యూస్ : కోర్టు ఉత్తర్వుల ప్రకారం నష్టపరిహారం చెల్లించుటకు బీపీసిఎల్ కంపెనీ సిద్ధముగా ఉన్నదని బిపిసిఎల్ అధీకృత అధికారి యం.నారాయణ రావు స్పష్టం చేశారు. బీపీసిఎల్-కెహెచ్‌పిఎల్ పైపు లైన్ వేయు విషయములో మునుగోడు మండలం, కిష్టాపురం గ్రామ శివారులో సర్వే నెం.292లో బోయ లక్ష్మమ్మ భర్త గోపాల్ భూమిలో పైప్ లైన్ వేశామని దీనికి అన్యాయం జరిగినట్లుగా వచ్చిన విషయములో కంపెనీ తరువున స్పష్టత కొరకు సోమవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికినీ వారికి నష్టపరిహారము ఎక్కువ కావలసినచో కోర్టు ద్వారా పొందవచ్చునని కోరారు. కోర్టు ఉత్తర్వులు ప్రకారం చెల్లించుటకు బీపీసిఎల్ కంపెనీ ఎప్పటికినీ సిద్దముగానే ఉంటుందన్నారు. బీపిసిఎల్ కంపెనీ, అధికారులను తప్పుదోవ పట్టించింది అనటంలో ఎలాంటి వాస్తవము లేదన్నారు. బోయ లింగస్వామి తెలిపినట్లుగా 10 ఫీట్ల భూమి ఉచితముగా ఇచ్చు విషయములో కంపెనీ నియమాల ప్రకారం పైపు లైన్ వేయుటకు 18 మీటర్ల (60 ఫీట్లు) వెడల్పుతో భూమి వినియోగించుకొనబడునన్నారు. కానీ లింగస్వామి తెలిపినట్లుగా 10 ఫీట్ల వెడల్పు భూమిలో పైపు లైన్ వేయుటకు సాధ్యము కాదన్నారు. మరియు ఇది భూ సేకరణ కాదు. భూమి వినియోగము మాత్రమేనని పేర్కొన్నారు. ఇట్టి భూమిపై వ్యవసాయము. ప్రత్తి, వరి పంటలు సేద్యము చేసుకొనవచ్చును. కానీ శాశ్వత నిర్మాణములు చేయరాదన్నారు. బోర్లు వేయరాదన్నారు. వేర్లు లోతుగా వెళ్లు చెట్లు నాటరాదనీ, కంపెనీ చట్ట ప్రకారం నష్ట పరిహారము చెల్లిస్తుంది కానీ ఎవరి భూమి కూడా ఉచితముగా ఉపయోగించుకొడు అవసరం కంపెనీకి లేదన్నారు.

## నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ మిషన్ పరివర్తన్

### యువతేజం కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలు

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ - యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు గాను కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల గ్రామీణ యువకులు తమ యొక్క టీం సభ్యుల పేర్ల జాబితాను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తేది 02-02-2025 లోపు నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు. తేది 03-02-2025 నుంచి 09-02-2025 వరకు మండల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు ద్వితీయ బహుమతిగా 2500 రూపాయలు తృతీయ బహుమతిగా 1500 రూపాయలు బహుకరించ బడును. మండల స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు తేది 10-02-2025 నుంచి 16-02-2025 వరకు డివిజన్, జిల్లా స్థాయిలో నిర్వహించనున్నారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రథమ బహుమతిగా 10000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 5000 రూపాయలు, తృతీయ బహుమతిగా 2500 రూపాయలు బహుకరించబడును. డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు జిల్లా స్థాయిలు పోటీలు నిర్వహించబడును. జిల్లా స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 25000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 15000 రూపాయలు, తృతీయ బహుమతిగా 10000 రూపాయలు బహుకరించబడును. కావున జిల్లా యువకులు ఉత్సాహంగా పాల్గొనగలరన్నారు. అనంతరం జిల్లా కార్యాలయం నుండి కబడ్డీ పోటీల సంబంధించి పోస్టర్ విడుదల చేశారు. చింతపల్లి మండలంలోని యువకులు అందరూ కబడ్డీ పోటీలో పాల్గొనాలని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.

## చౌటుప్పల్ మున్సిపల్ చిరు వ్యాపారుల సంఘం

# నూతన కార్యవర్గం ఎన్నిక





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరు వ్యాపారుల సంఘం నూతన కార్యవర్గం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చిరు వ్యాపారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బోదుల యాదగిరి, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ చాంద్ పాషా, కార్యదర్శిగా వలిగొండ బిక్షం, ప్రధాన కార్యదర్శిగా బందారపు శివ, కోశాధికారిగా ముత్యాల గణేష్, పాలకూర వెంకటేష్, నిమ్మల చరణ్‌లను మహిళా అధ్యక్షురాలుగా భారతమ్మ, ఉపాధ్యక్షురాలుగా పారిజాత రాములమ్మ ఉషమ్మ అందాలను ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గాన్ని హోల్ సేల్ వ్యాపారులు సాదుల్లా, వెంకటేశ్వర్లు కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండల పరిధిలోని బండసోమారం గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేసి,గ్రామంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేసిన భువనగిరి ఏమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పట్టా కాగితాలను అందించడం జరిగిందని తెలిపారు. అందుకు తమ గ్రామం తరపున భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నానం పద్మకృష్ణ మాజీ సర్పంచ్ సురుపంగ మాధవి అయిలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమాసు జంగయ్య నల్లమాసు శివరాజు దంతూరి శ్రీనివాస్ ఎర్రం కరుణాకర్ యాట రమేష్, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ గంగాధర్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపల్ ప్రత్యేక అధికారిగా యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించడంలో భాగంగా మోత్కూర్ స్పెషల్ ఆఫీసర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఉన్నారు.

## సంతు సేవాలాల్ మందిరం, బంజారా భవనానికి

# భూమి కేటాయించాలని కలెక్టర్‌కు వినతి



సంస్థాన్ నారాయణపురం, మేజర్‌న్యూస్ : నారాయణపురం మండలంలో సంతు సేవాలాల్ మందిరం, బంజారా భవనానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలని బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షులు కరంటోతు బిక్షపతి నాయక్ సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి వినతి పత్రం అందజేశారు. నారాయణపురం మండల వ్యాప్తంగా 28 తండాలు అందులో 15 వేల మంది గిరిజనా జనాభా కలిగి ఉన్నరాని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ కాట్రోతు సాగర్, బానోతు కిషన్, జరుపుల జగన్, పానుగోతు బాలు నాయక్, కరంటోతు శ్రీరామ్, కరంటోతు గోపి, జరుపుల రఘు, సపవత్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మండల తహశీల్దార్ రఘుకు వినతి పత్రం

## పాత పెన్షన్ విధానాన్ని సాధించడం కోసం పిఆర్‌టియు టిఎస్ కృషి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండలం పిఆర్‌టియు టీఎస్ మండల తహశీల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం ఏదో కంటి తుడుపు చర్యగా కొన్ని మెరుగులు దిద్ది పాత పెన్షన్ పోలి ఉండేలా చూసి తమ ఉద్యోగులకు తేదీ 01.04.2025 నుండి యుపిఎస్ (ఏకీకృత పెన్షన్ స్కీం)ను అమలు చేయనున్నారు. అదేవిధంగా రాష్ట్రాలను ఈ స్కీంను అమలు చేయమని కోరే అవకాశం ఉన్నందున తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యుపిఎస్ (ఏకీకృత పెన్షన్ స్కీం)ను వ్యతిరేకించాలని తేదీ 27.01.2025న మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల తహశీల్దారు కార్యాలయములో రఘు తహశీల్దార్‌కి పిఆర్‌టియు టిఎస్ అనుముల శాఖ ద్వారా వినతి పత్రం అందచేసినాము. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లోక్యనాథ్, విజయపాల్ రెడ్డి. మండల సెక్రటరీ హమ్మద్ సభ్యులు సైదులు ఇంచార్జీ హెచ్‌ఎం అంజయ్య, సైదిరెడ్డి, ముజాహిదు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పొందుపర్చడం అభినందనీయం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను క్యాలెండర్‌లో పొందుపర్చడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలు అన్నారు.సోమవారం పట్టణ పరిధిలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిదండ వీరారెడ్డి, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సులువ చంద్ర శేఖర్‌లతో కలసి వారు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో దగ్గుపాటి బాబురావు, రెడపంగు రాము, కస్తాల సైదులు, కస్తాల రవీందర్, కోడిమెల లక్ష్మణ్, అబ్దుల్ రజాక్‌బాబా, రాములు, పిల్లి శివ,దగ్గుపాటి రమేష,పగిడి నాగేంద్ర బాబు, ఓర్సు వెంకన్న,తోట ఉపేందర్, కలం సంపత్,పట్టేటి శ్రీకాంత్,సిద్ధు, ఉండేటి కిషోర్, మాదాసు గోపి, బొల్లెద్దు అరుణ్,కామళ్ల రాజా, బండి భాస్కర్, ఉదారి రంజిత్, బొల్లెద్దు అంబేద్కర్, రాజు, ప్రవీణ్, మంద గురుస్వామి, బాబురావు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందచేత



దామరచర్ల,మేజర్‌న్యూస్‌: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ హోదాల్లో పనిచేస్తున్నటువంటి అధికారులకు వారి సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రశంసా పత్రాలను అందచేయడం జరిగింది. మండల వైద్యాధికారిగా పనిచేస్తున్నటు వంటి డాక్టర్ ఆడావత్ నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది.ఆరోగ్య కార్యక్రమాల అమలులో అత్యుత్తమ సేవలు చూపినందుకు అభినందిస్తూ ప్రశంసాపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, స్టాఫ్‌నర్సు నాగేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు.

# టిపిఈటిఎఫ్ మండల అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ

గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ (టిపిఈటిఎఫ్) మండల అధ్యక్షునిగా కర్నె లక్ష్మీనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండాది సైదులు అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఫిబ్రవరి 1వ తేదీన మిగతా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని సంఘం సభ్యులందరూ హజరు కావాలని కోరారు. నూతన ఎన్నికైన మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. సమావేశంలో ప్రధాని నాగేశ్వరరావు,బాజోజు తిరుపతచారి, నాగయ్య, రఫీ, వెంకటేశ్వర్లు,ప్రభాకర్, పుల్లయ్య, వెంకటరాములు, నరేష్ పాల్గొన్నారు.



# అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న తహసీల్దార్ సైదులు,ఆర్ఐ చిక్కుళ్ల నర్సయ్యను సోమవారం నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ ఇరువురిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావానికి నిదర్శనమే ఈ అవార్డులని, కలెక్టర్ నుండి అవార్డులు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఒంటెద్దు పిచ్చిరెడ్డి, సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున, హేమ్లా నాయక్, మలిగిరెడ్డి రాంరెడ్డి,ధీప్లానాయక్ పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా ఉత్తమ



అధ్యాపకుడిగా ఎంపికైన చరిత్ర అధ్యాపకులు మద్దిమడుగు సైదులును సోమవారం అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో సైదులు ఈ అవార్డును జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ వెంకట రమణ మాట్లాడుతూ చరిత్ర అధ్యాపకులు సైదులు విద్యార్థుల పట్ల, వృత్తి పట్ల ఎంతో నిబద్ధతతో, నిజాయితీగా పనిచేస్తూ మన్ననలు పొందారన్నారు. వారు చేసిన సేవలు నిమిత్తం జిల్లా యంత్రాంగం ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక చేయడం ఎంతో గర్వకారణమన్నారు. అవార్డు గ్రహీత సైదులు మాట్లాడుతూ ఈ అవార్డు నా బాధ్యత ఇంకా ఎంతో పెంచిందని,నేను చదువుకున్న ఈ కళాశాల అభివృద్ధి కోసం అహోర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసించి ఇదే కళాశాలలో అధ్యాపకుడిగా రావడం నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. పేద మధ్యతరగతి చదివే విద్యార్థుల ఈ కళాశాల ఉన్నతికి కృషి చేయాలని, కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణతి,కెవిఎల్ఎన్‌రావు, శ్రీనివాస్,వెంకన్న,సునీత,నరేందర్,అంజయ్య,గణేష్,నరసింహాచారి,ప్రసాద్,వీరూ, అపర్ణ,వీరేష్,జానకిరామిరెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను జిల్లా




స్థాయి ఉత్తమ ప్రశంసా అవార్డులు అందుకున్న మండల తహసీల్దార్ సైదులు,ఆర్ఐ చిక్కుళ్ల నరసయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకులు మద్దిమడుగు సైదులును సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర్ర రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు అవార్డు రావడం అనేది గొప్ప ఉత్తేజాన్ని ఇస్తుందని, ఉత్తేజంతో మరింత ముందుకు వెళ్లి రాష్ట్రస్థాయి అవార్డులు పొందాలని కోరారు.కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసూఫ్, క్లబ్ సభ్యులు డిస్ట్రిక్ చైర్‌పర్సన్ మధు, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, రాచకొండ అంజయ్య, గుండా సత్యనారాయణ, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, పూర్ణచంద్రారెడ్డి, విశ్వనాథ్, నాగేశ్వరరావు,లక్ష్మారెడ్డి,కొణతం ఆదిరెడ్డి, చిలకరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘట్టుప్పల్ గ్రామానికే కురుమ సంఘం అధ్యక్షుడు మండలానికి కాదు

## బాలం లక్ష్మణ్ కురుమ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండలం కేంద్రంలో ఇటీవల జరిగిన కురుమ సంఘం ఎన్నికలో ఘట్టుప్పల్ గ్రామం అధ్యక్షుడుగా ఎన్నికైన కుండే సత్తయ్య ఘట్టుప్పల్ గ్రామానికే కానీ మండలానికి కాదని నామాపురం కురుమ సంఘం నాయకుడు బాలం లక్ష్మణ్ కురుమ అన్నారు. సోమవారం ఆయన మునుగోడు నియోజకవర్గం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ గట్టుప్పల్ గ్రామంలో జరిగిన కురుమ సంఘం ఎన్నికల్లో కుండే సత్తయ్య అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇలాగే మిగతా గ్రామాల కురుమ సంఘం అధ్యక్షులను త్వరలోనే ఎన్నిక చేసుకుంటామన్నారు. దీనికి మిగతా అన్ని గ్రామాల కురుమ సంఘాల నాయకులము కూర్చొని ఎన్నిక నిర్వహించుకుంటామనీ తెలిపారు. ఇట్టి విషయం ఘట్టుప్పల్ మండల కురుమ సంఘం నాయకులు గమనించాలని కోరారు. త్వరలోనే అన్ని గ్రామాల కురుమ సంఘం నాయకులకు ఇట్టి సమాచారం ఇస్తామని తెలియజేశారు. కురుమ సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా మండల అధ్యక్షుడునీ ఎన్నుకుంటామని పేర్కొన్నారు.

# కుశాల్ హొండా షోరూం ప్రారంభం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని సురేంద్రపురి ఎదురుగా కుశాల్ హొండా షోరూం నూతన బ్రాంచ్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పద్మ శ్రీధర్ మాట్లాడుతూ తమ షోరూంలో హొండా టూవీలర్‌కు సంబంధించిన అన్ని రకాల నాణ్యమైన వాహనాలు లభిస్తాయని, అదేవిధంగా నాణ్యమైన హొండాకు సంబంధించిన స్పేర్ పార్ట్స్ కూడా లభిస్తాయని తెలిపారు. వీటితోపాటుగా కంపెనీలో నైపుణ్యం కలిగిన మెకానిక్స్‌తో మంచి సర్వీసు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ హొండా షోరూం ప్రారంభోత్సవంలో హొండా షోరూం ప్రతినిధులు, కపిల్ యాదవ్, పార్థసారథి, భరత్ చంద్ర, సేల్స్ మేనేజర్ పద్మ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి ఆర్థిక సహాయం అందించిన ఎగమాటి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండలం దాచారం గ్రామానికి చెందిన కామిడ్ల ప్రమీల వెంకటయ్యల కూతురు స్వాతి పై చదువులకై సదర్శపురంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డి 30 వేల ఆర్థిక సహాయం అందజే శారు. ఇంటి పెద్ద దిక్కు స్వాతి తండ్రి వెంకటయ్య చనిపోవడంతో తల్లీ ప్రమీల కూలి పని చేస్తూ కూతురు చదువుకై ఇబ్బందులు పడుతుండగా తెలుసుకొని స్వాతి ఎంబీఏ కోసం ఆర్థిక సాయం అందజేసినట్లు, మునుముందు కూడా సహకరించనున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యను అందించాలి

## అంజన్ రావు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యుడు పొనుగోటి అంజన్




రావు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ నీ ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు బాలల హక్కులను కాపాడాలని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరామ్, మండల అధ్యక్షులు గ్యార వెంకటేష్, ధనావత్ బాలాజీ, రాజు, ఉపేందర్, సంఘ సభ్యులు మాస బాలరాజు, సభావాత్ వెంకట్ కుమార్ నాయక్, యాదయ్య, అశోక్, యాదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేశవరావు జాదవ్ జన్మదిన సందర్భంగా అవార్డుల ప్రధానం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కేశవరావు జాదవ్ 92వ జయంతి సందర్భంగా అమర వీరుల ఆశయ సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికి హైదరాబాదులోని నారాయణగూడ భారత డిగ్రీ కళాశాలలో అవార్డుల ప్రధాన0 కార్యక్రమం నిర్వహించారు. అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరామ్ కు అమరవీరుల ఆశా సాధన సమితి తరపు నుండి ప్రభుత్వానికి పలు విజ్ఞప్తులు చేశారు. ట్యాంక్ బండ్ మీద ప్రొఫెసర్ కేశవ్ రావు జాదవ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీలో కళాశాలకు కేశవరావు జాదవ్ పేరు పెట్టాలని కోరారు. అనంతరం ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారికి అవార్డులను ప్రధానం చేశారు. వివిధ పత్రికల్లో 25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న మర్రిగూడ సీనియర్ జర్నలిస్ట్, సేవ్ తెలంగాణ ఎడిటర్ మహేశ్వరం సతీష్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచుకట్ల సుభాష్, వార్త రిపోర్టర్ కుక్కుడకు ముత్యాలు గౌడ్, రాజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పగడాల లింగయ్యకు కేశవరావు జాదవ్ జయంతి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విమలక్క, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీవన్ కుమార్, అరుణోదయ కళాబృందం అధ్యక్షురాలు విమలక్క, ఆర్గనైజర్ సభ్యులు అమరవీరుల ఆశయ సాధాన సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కొలుకుల పల్లి యాదయ్య, సినిమా డైరెక్టర్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యాని శేషయ్యకు ఘన నివాళి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : బారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకులు, మోత్కూరు పట్టణానికి చెందిన బయ్యాని శేషయ్య తొమ్మిదవ వర్ధంతిని స్థానిక కేఆర్ భవన్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ బయ్యాని శేషయ్య నిరుపేద కుటుంబంలో పుట్టి, కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడై పట్టణంలో మంచి నాయకుడిగా గుర్తింపు పొందాడని, మంచి బుర్రకథలు చెబుతూ ప్రజలను



చైతన్యపరిచే వారని, మంచి గాయకునిగా పేరు పొందారని, గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా ఆ సమస్యను పరిష్కరించేవాడని, పార్టీ పట్ల క్రమశిక్షణతో ఉండేవాడని, శేషయ్య మరణం పార్టీకి తీరని లోటని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, సీనియర్ నాయకులు తాడూరు లక్ష్మీనర్సయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి జంగ నర్సయ్య, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్షుడు గొలుసుల యాదగిరి, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు పెండెం వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జిట్టా రాములు, బోయిన ఉప్పలయ్య, పురుగుల రవి, పురుగుల రమేష్, గౌడుగు శ్రీను, కడమంచి భాష తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్‌లో గెలుపొందిన గుట్ట రూరల్ పోలీస్ స్టేషన్ టీం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రిపబ్లిక్ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా యాదగిరిగుట్ట టౌన్ పిఎస్, రూరల్ పిఎస్, ఎస్పీఎఫ్, మీడియా టీం, ట్రాఫిక్ పిఎస్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనగా, సోమవారం ఫైనల్ నందు యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్, రూరల్ పోలీస్ స్టేషన్ తలపడగా యాదగిరిగుట్ట రూరల్ పోలీస్ స్టేషన్ వాళ్ళు విన్నర్స్‌గా నిలవగా, యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ టీం రన్నర్స్‌గా గెలుపొందగా, మీడియా టీం తృతీయ బహుమతిని గెలుచుకుంది. ఇట్టి కార్యక్రమానికి భువనగిరి ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి తన క్రికెట్ క్రీడ ప్రతిభను ప్రదర్శించి క్రీడాకారులను ఉత్తేజపరిచినారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులను అభినందించినారు. ఈ కార్యక్రమంనీ యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎలగొండ కృష్ణ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినందుకు గాను ఏసిపి అభినందించినారు. క్రీడలు వల్ల ఒత్తిడి దూరం అవుతుందని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని హితువు పలికినారు. గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ క్రీడాకారులకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ప్రభుత్వ చీఫ్ విప్‌చే త్వరలో బహుమతి ప్రధానము ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు, సిబ్బంది, యాదగిరి గుట్ట రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడీస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం.

# రైతుధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## – మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సంవత్సరం పూర్తియిన ఎన్నిక ల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నందుకు నిరసనగా నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగ దీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే రైతు ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, మాజీ ప్రతినిధులు,రైతులు పాల్గొని విజయవంతం చే యాలని మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి కోరారు.సోమవారం మండలంలోని అమరవరం గ్రామంలో జరిగిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఇచ్చిన రైతు భరోసా, కౌలు రైతులకు,వ్యవసాయ కూలీలకు ఇచ్చే ఆర్థిక సహాయం కానీ ఇవ్వకుండా దరఖాస్తుల పేరుతో రైతులను,రైతు కూలీలను మోసం చేస్తుందని విమర్శించారు.ఉమ్మడి జిల్లా రైతాంగం పక్షాన కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై జంగ్ సైరన్ పూరించడం జరుగుతుందన్నారు.

**మునుగోడు :** రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్ పై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఉపాధ్యక్షులు మండల సత్యం బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు నల్లగొండ టౌన్ క్లాక్ టవర్ సెంటర్ నందు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా రైతు మహా దర్నా కలదన్నారు. ఈ ధర్నాకు మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు హజరు అవుతున్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అదేశానుసారం మునుగోడు మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విధ్యార్థి నాయకులు, మహిళలు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ళ సతీష్, సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేశ్ యాదవ్,సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, కందుల రాజు గౌడ్, కందుల లింగ స్వామీ గౌడ్, యువ నాయకులు బంగారు రవి, దోటి కరుణాకర్, వరంగంటి శంకర్, జీడిమడ్ల జలంధర్, బోయపర్తి సురేందర్, సింగం సైదులు, ఖమ్మంపాటి నర్సింహ, బోయపర్థి సైదులు పాల్గొన్నారు.

**రాజపేట :** కాంగ్రెస్ సర్కార్ రైతు మోసాలపై మంగళవారం నల్లగొండ వేదికగా జంగ్ సైరన్‌కు బీఆర్ఎస్ పార్టీ సన్నద్ధమవుతుందని. రాజపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు మహా ధర్నాకు అడుగడుగున ఆటంకాలు సృష్టించిన,బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించి అనుమతులు సాధించిందన్నారు. రైతులకు అసంపూర్తిగా రుణమాఫీ, రైతు భరోసా ఇలా అనేక రకాలుగా రైతులను మోసపూరిత హామీలతో ఇబ్బందుల కు గురిచేస్తుందన్నారు. జనవరి 26 అర్ధరాత్రి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా




నిధులు జమ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, ఏ ఒక్కరి ఖాతాలో నగదు జమ కాలేద ని ఎద్దేవా చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకి రైతులందరూ కూడా బ్యాంకు దగ్గరకొచ్చి మా ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమాయాయాన్ని బ్యాంక్ అధికారులు అడిగారు దీంతో వారు ఎవరికీ డబ్బులు పడలేదని చెప్పడంతో రైతులు అయోమయానికి గురై నిరాశతో వెనుదిరిగారని, ఇలాంటి మోసాలపై రేవంత్ సర్కార్ కు తగిన బుద్ధి చెప్పాలని ఉద్దేశంతోనే నల్లగొండలో రైతు మహా ధర్నాను నిర్వహిస్తున్నామ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు బేడిదే వీరేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల భాగ్యలక్ష్మి, ఉప్పలయ్య, నరసయ్య, సుదర్శన్, వెంకటేష్, నర్సింలు,కిష్టయ్య,పులంగారి శేషాద్రి, మంచాల రాములు తదితరులు ఉన్నారు.

### భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ సంఘ్

# చౌటుప్పల్ శాఖ తాత్కాలిక కమిటీ ఎన్నిక



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగేడు వనంలో ఆదివారం భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ సంఘం మండల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మిర్యాల విజయ్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభాకర్, షణ్ముఖ చారి, మల్లేశం, అమరేం దర్, సైదులు, వెంకన్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ అనుబంధ సంస్థని అన్నారు. దీని ద్వారా ఏజెంట్స్ యొక్క అభివృద్ధిని ముందుకు సాగుతుందని తెలిపారు. విచ్చేసిన ముఖ్య అతిథులను భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల శాఖ మాజీ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ వారిని సత్కరించారు. అనంతరం చౌటుప్పల్ శాఖ ఏజెంట్స్ తాత్కాలిక నూతన కమిటీని నియమించారు. తాత్కాలిక అధ్యక్షులుగా మిర్యాల విజయ్, సభ్యులుగా పర్నె శ్రీనివాస్ రెడ్డి, చికూరి వెంకటేశం భీమనగొని జంగయ్య గంజి నరహరిలను నియమించారు. ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీశైలం, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

### పిఎసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధితోపాటు గ్రామాలలో నివసిస్తున్న పేద ప్రజల ప్రగతికై నిరంతరం కాంగ్రెస్ పాటుపడు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి అశోక్, రాచకొండ అయోధ్య, గంట నరేష్, గంట రామకృష్ణ, కరెడ్ల లక్ష్మయ్య, మహేష్, బాదావత్ రవి, మధుకర్, మధుసూదన్, మల్సూర్, వెంకన్న, బాపులాల్, అన్నమయ్య, ఇండ్ల ప్రసాద్, జ్యోతి, దూబ్లా, భీముడు, ఉమేష్ పాల్గొన్నారు.



# పోలీస్ కళాబృందంచే విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ సూచన మేరకు తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నాయక్ ఎస్సై క్రాంతి కుమార్ ఆదేశాలతో మండల కేంద్రంలోని తెలంగాణ సాఫిక గురుకుల పాఠశాల, కళాశాల లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాల పై పోలీసు కళా భృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏఎస్ఐ భగవాన్ మాట్లాడుతు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అనివేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని కోరినారు. ఈ కార్యక్రమం నందు తెలంగాణ సాఫిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రాంబాబు, సాయికుమార్, హెూంగార్డ్ ప్రసాద్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమను నాశనం చేసే కుట్ర జరుగుతుంది



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రములో వ్యవసాయానికి అనుసంధానంగా ఎన్నో కుటుంబాలకు ఆసరవుతున్న పాడిపరిశ్రమను నాశనంచేసే కుట్ర జరుగుతుందని మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మోత్కూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నడుపుతున్న హెరిటేజ్‌ని కాపాడడంకోసం జరిగే కుట్రలో భాగమే మదర్ డెయిరీ ఆస్తులను అమ్మడం అని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నిన మదర్ డెయిరీ ఆస్తులను సెంట్ కూడా అమ్మనివ్వమని అన్నారు. ప్రజాపాలన, రైతుప్రభుత్వం అంటే ప్రజల ఆస్తులను అమ్మడమా అని ప్రశ్నించారు. చిట్యాలలో అమ్మడం మొదలు చేస్తే మదర్ డెయిరీ ఆస్తులను మొత్తం అమ్మడం ఖాయమన్నారు. అమ్మడంలో కాంగ్రెస్ నాయకుల కుట్ర దాగి ఉన్నదని, మదర్ డెయిరీ భూమిని కొందరు స్వార్థపరులు రియల్ ఎస్టేట్‌గా మార్చాలని చూస్తున్నా రన్నారు. డెయిరీ సంస్థ ఒకరి చేతుల్లో కీలుబొమ్మగా మారిందన్నారు. రేపు నల్లగొండలో జరిగే రైతుధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్. మార్కెట్ కమిటీ మాజీ చెర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీను, రైతుబందు మాజీ అధ్యక్షుడు కొండ సోంమల్లు,మాజి సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, జిల్లా నాయకులు మర్రిఅనిల్, మున్సిపాలిటీ కార్యదర్శి గజ్జి మల్లేష్, విద్యాసాగర్, గనగాని రాజేష్, మేరుగు యాదగిరి, చేతరాశి వెంకన్న, నేర్లకంటి మత్స్యగిరి,దాసరి నరేష్, మెరిగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## ఆదిమూలం సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్ పిఆర్ఓ ఆదిమూలం సురేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పిఆర్ఓ ఆదిమూలం సురేష్‌ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాలు, నాయకులు, కార్యకర్తలు,మీడియా మిత్రులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం భవన ప్రారంభం

### – ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం గ్రామంలో వీరాంజనేయ భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణంలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర గణనీయమైనదని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, గౌరవ అధ్యక్షుడు కానుగు బాలరాజు, గుండెబోయిన ఆంజనేయులు, బద్రి గాలయ్య, చుక్క యాదయ్య, ఎర్ర లింగస్వామి వీరాంజనేయ భవనిర్మాణ కార్మిక సంఘ లక్కారం అధ్యక్షుడు లందగిరి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి లందగిరి యాదయ్య, కోశాధికారి రేఖ మల్లయ్య, కడుపు ముత్తయ్య, కానుగు జంగయ్య, అంబటి రాములు, కడుపు లింగస్వామి, పెద్దిరెడ్డి వెంకటేశం, బద్రి మల్లయ్య, దేశట్ల వెంకటేశం, గౌడుగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందించాలి

### మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రకటించిన అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించాలని వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ అందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల పదవి గడువు ముగిసిన కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కౌన్సిలర్లు తమ పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజల్లో ఉండాలని, ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతూనే ఉండాలన్నారు. తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు మంచి రోజులు రానున్నాయని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడిందని కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీలను నిలబెట్టుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పథకాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందన్నారు. తక్షణమే వారు ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల పక్షాన తాము నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. మంగళవారం రోజున నల్లగొండ పట్టణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతుల అందరితో కలిసి నిరసన దీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. రైతులందరికీ రైతు భరోసా, రైతు బీమా తదితర సంక్షేమ పథకాలు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోనందుకు నిరసనగా ఈ రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులందరూ హాజరుకావాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. సుధా హేమేంధర్‌కు పదవి వచ్చింది గొంగిడి దంపతుల వల్లే యాదగిరిగుట్ట మున్సిపల్ మాజీ చైర్మన్ ఎరుకల సుధా హేమేంధర్ గౌడ్‌కు చైర్మన్ పదవి రావడానికి కారణం గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అని వారిని విస్మరించి వారికి మోసం చేయడం సుధా దేవేందర్ గౌడ్‌కు తగదని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య టిఆర్ఎస్ నాయకులు ఆవుల సాయి యాదవ్ అన్నారు. తనకు పదవి ఇచ్చి రాజకీయంగా తనను ఆదుకున్న గొంగిడి దంపతులకు మోసం చేశారని అన్నారు. వారికి పదవి రావడానికి కారణం గొంగిడి దంపతులేనని కానీ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను పొగుడుతూ మాట్లాడడం తగదని అన్నారు. దంపతులపై లేనిపోని విమర్శలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. దంపతుల దయతో పదవి పొందిన హేమేంద్ర గౌడ్ మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడాలన్నారు. ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంచి భవిష్యత్తు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య మాజీ కౌన్సిలర్లు కాటంరాజు, గుట్ట జనరల్ సెక్రెటరీ పాపట్ల నరహరి, దండబోయిన అనిల్, సురేందర్, నాయకులు పద్మ, ఆవుల మమత సాయి, శ్రీధర్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టుకు కేశవరావు జాదవ్ అవార్డు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : వివిధ పత్రికలో 25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టు మహేశ్వరం సతీష్‌ను తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో 92వ ప్రొఫెసర్ కేశవరావు జయంతి వేడుకల్లో అవార్డును ప్రధానం చేశారు. అరుణోదయ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విమలక్క పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీవన్ కుమార్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సినిమా డైరెక్టర్ రఫీ, టాస్ రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొలుకులపల్లి యాదయ్యలు ఉన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూర్, మేజర్‌న్యూస్ : గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వెనుకబడిపోయిన తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధితోపాటు, మోత్కూరును అభివృద్ధిలో ముందు వరసలో ఉంచడానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పదవీకాలం ముగిసిన కౌన్సిల్ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం తోడ్పాటుతో మోత్కూరులో కొంత అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పదవీకాలం ముగిసినప్పటికీ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆగమేఘాల మీద రోడ్డు డివైడర్ ను అస్తవ్యస్తంగా నిర్మించారని, వాటిని సరి చేయడం కోసం అప్పటి మున్సిపల్ సెక్రటరీ దాస కిషోర్‌ను సంప్రదించి 20 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. స్థానిక బిక్కేరు వాగు పై ఉన్న వంతెన విస్తరణకు రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలకు సంబంధించిన స్థలాన్ని ఒక్క సెంటు కూడా ప్రైవేట్ వ్యక్తులకు పోకుండా కాపాడుతానన్నారు. చెంతనే ఉన్న మూడు ఎకరాల స్థలాన్ని కూడా ప్రజా ఉపయోగానికి వాడనున్నట్లు తెలిపారు. బస్ డిపో, 30 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఎంతో ఘనమైన చరిత్ర గల మోత్కూర్‌ను నియోజకవర్గంగా చేసే విధంగా ప్రయత్నాలు చేస్తానన్నారు. నియోజకవర్గానికి కావలసిన అన్ని అర్హతలు మోత్కూరు ప్రాంతానికి ఉన్నాయన్నారు. మున్సిపల్ కేంద్రంలో ఫిబ్రవరి 7, 8 తేదీలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలను సద్వినియోగం చేసుకొని, విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా





సంక్షేమ ప్రభుత్వమని వివరించారు. 26 జనవరిన సంక్షేమ పథకాల అమలులో నియోజకవర్గంలో సుమారుగా 37 కోట్ల రూపాయల పంపిణీ జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఎల్లంపల్లి, గంధమల్ల ద్వారా స్థానిక బిక్కేరువాగులోకి రెండు, మూడు రోజుల్లో సాగునీరు రానున్నట్లు తెలిపారు. ధర్మారం చెక్ డ్యాం వరకు వచ్చే విధంగా చర్య తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోత్కూర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, జి.రాములు, ఆర్ బాలరాజు, బయ్యాని రాజు, సిహెచ్ అంజయ్య, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం ఫిబ్రవరిలో నిర్వహించే క్రీడోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అడ్డగోలు పార్కింగ్‌తో ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన ఎమ్మెల్యే మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఎస్బిఐ వద్ద అడ్డగోలు పార్కింగ్ తో పాటుగా, రోడ్డు విస్తరణలో భాగంగా వన్ వే కావడంతో, వాహనాల రద్దీతో కొంత సమయం ఎమ్మెల్యే మందుల సామేల్ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయారు. దీంతో పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. కాంగ్రెస్ నాయకులు కూరెళ్ల ఉప్పలయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో ట్రాఫిక్‌లో ఎమ్మెల్యే ఇరుక్కుపోయారు. రోజు ఇదేవిధంగా ట్రాఫిక్ జామ్ అవుతుందని, దీంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని పట్టణవాసులు కోరుకుంటున్నారు.